జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం



మంగళవారం | 12 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 5

## మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ప్రజావాణి కార్యక్రమం జరగింది. ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య స్వయంగా పర్యవేక్షించారు.ప్రజల నుంచి సమస్యలను స్వీకరించి, తక్షణమే స్పందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని మూడు ముఖ్యమైన జోన్లలో నిర్వహించారు.కొత్త మున్సిపల్ కార్యాలయం లో ప్రజావాణి కార్యక్రమం తో పాటు నార్త్ జోన్ బల్లేపల్లి నార్త్ జోనల్ కార్యాలయం,సౌత్ జోన్ పాత మున్సిపల్ కార్యాలయం ఈ కార్యక్రమాల్లో వార్డ్ ఆఫీసర్లు,ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది, టౌన్ ప్లానింగ్ అధికారులు, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి,వాటిపై సంబంధిత శాఖలకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు.



### అల్బెండజోల్ మాత్రలు తీసుకొని...

# నులి పురుగుల నుండి రక్షణ పొందాలి

- 3458 విద్యాసంస్థలలో 1-19 సంవత్సరాల పిల్లలందరికి మందులు పంపిణీ
- ఆగస్టు 18న మరోమారు మాత్రల పంపిణీ నిర్వహణ
- నులిపురుగుల నివారణ అల్బెండజోల్ మందుల పంపిణీ ప్రారంభించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే నులి పురుగులను అల్బెండజోల్ మాత్రల ద్వారా పూర్తిస్థాయిలో నిర్మూలిస్తే పిల్లలకు రక్షణతో ఆరోగ్యం బాగుంటుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం ఎన్ఎస్పీ క్యాంప్ రోడ్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యా, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను స్వయంగా అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయస్సు ఉన్న 3,11,317 మంది పిల్లలకు నులి పురుగుల నివారణ మందులు అందించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.నులి పురుగుల నివారణ పంపిణీ కోసం జిల్లాలో మొత్తం 3458 విద్యా సంస్థలలో ఏర్పాట్లు చేశామన్నారు.పిల్లలందరూ ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులిపురుగుల బారి నుండి రక్షణ పొంది,ఎనిమియా తదితర జబ్బులు రాకుండా మానసిక, శారీరకంగా ఆరోగ్యంగా ఉంటూ అన్ని రంగాలలో

మిగతా 2 లో...



## ప్రభుత్వ విద్యార్థులతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ఆశా స్వచ్ఛంద సంస్థ తరపున విద్యార్థులకు సైకిల్ పంపిణీ.

- పుట్టినరోజు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే... రాగమయి.

**సత్తుపల్లి, ఆగస్టు11 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల నడుమ సాదాసీదాగా పుట్టినరోజు వేడుకలను సోమవారం జరుపుకున్నారు. ముందుగానే ఆమె తెలిపిన ప్రకారం ఎవరిని బొకేలు, శాలువాలు తీసుకురావద్దని ముందే తెలియజేశారు. ఈరోజు ఆయా గ్రామాలలో ఉండే పాఠశాలలో

మిగతా 2 లో...



## ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ అదనపు కలెక్టర్ లు

డీ.ఈ.ఈ .టి. పై యువతకు అవగాహన కల్పించాలి

- నూతన రోడ్డు నిర్మాణ సమయంలో మిషన్ భగీరథ పైప్ లైన్ దెబ్బతినకుండా జాగ్రత్తలు
- డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆఫ్ తెలంగాణపై జిల్లా అధికారులకు వివరించిన అదనపు కలెక్టర్లు



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక ఉద్యోగార్థులు,ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ పని చేస్తుందని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లు అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం స్థానిక సంస్థల

మిగతా 2 లో...

## పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సెప్టెంబర్ 6వ తారీఖు వరకు బహిరంగవేలం టెంటర్ దాఖాలుకు అవకాశం

- సొంతింటి కల నెర వేర్చేందుకు ప్రభుత్వ ఉద్యోగులు టెండర్ లో పాల్గొనేందుకు ప్రత్యేక ఆసక్తి
- రాజీవ్ స్వగృహ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి, వేలం ప్రీ బిడ్ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక గృహ నిర్మాణ శాఖ ప్రతిపాదనల మేరకు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పూర్తి అయిన, నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనాలను

మిగతా 2 లో...

# ఉద్యోగార్థులు, ఉద్యోగదారుల మధ్య వారధిగా డీ.ఈ.ఈ.టీ అదనపు కలెక్టర్ లు





(మొదటి పేజీ తరువాయి...)

అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణపై సంబంధిత అధికారులకు వివరించి తమ శాఖ ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.డీ.ఈ.ఈ.టి ప్లాట్ ఫార్మ్ , యాప్ పని తీరు పై సంబంధిత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ యాప్ ను నిరుద్యోగులు డౌన్ లోడ్ చేసుకుని తమ రెజ్యూమ్ అప్ లోడ్ చేస్తే, మార్కెట్ లో వారి నైపుణ్యాలకు అనుగుణంగా ఉన్న ఉపాధి అవకాశాలు లభిస్తాయని, పరిశ్రమలకు, నిరుద్యోగులకు వారధిగా డీ.ఈ.ఈ.టి పని చేస్తుందని అన్నారు.డీ.ఈ.ఈ.టి. యాప్ ద్వారా ఇంటర్న్ షిప్, అప్రెంటిస్ షిప్ వివరాలు, నైపుణ్య శిక్షణ సంస్థ వివరాలను, జాబ్ మేళా వివరాలు సమాచారం రెగ్యులర్ గా అందిస్తుందని అన్నారు.డీ.ఈ.ఈ.టీ పోర్టల్ పై ప్రజలలో, యువతలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. జిల్లాలోని విద్యాసంస్థలతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థులకు ఈ పోర్టల్ తెలిసేలా చూడాలని అన్నారు.అనంతరం డిఈఈటి గోడ పత్రికను ఆవిష్కరించారు.రోడ్డు నిర్మాణ సమయంలో అధికారులు జాయింట్ సర్వే చేయాలి.ఆర్ అండ్ బీ,ఎన్.హెచ్,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు జిల్లాలో చేపట్టే రోడ్డు నిర్మాణ పనుల వల్ల మిషన్ భగీరథ పైప్ లైన్ లు దెబ్బ తినకుండా చూడాలని అన్నారు. నూతన రోడ్ల మంజూరు సమయంలో త్రాగునీటి పైప్ లైన్ తరలింపు పనులకు అంచనాలు రోడ్డు నిర్మాణ వ్యయంలో పెట్టాలని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ అధికారులు జాయింట్ గా తనిఖీ నిర్వహించాలని అదనపు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అల్బెండజోల్ మాత్రలు తీసుకొని నులి పురుగుల నుండి రక్షణ పొందాలి



(మొదటి పేజీ తరువాయి...)

అభివృద్ధి సాధించాలని అన్నారు. వ్యక్తిగత పారిశుద్ధ్యం పట్ల జాగ్రత్త వహించాలని, అంటు వ్యాధులను నివారిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.జిల్లాలోని అన్ని సామాజిక,ప్రాథమిక ఆరోగ్య వైద్యశాలలు,అంగన్ వాడి కేంద్రాలలో, ప్రభుత్వ ,ప్రభుత్వేతర పాఠశాలలో,జూనియర్ కళాశాలలో, సాంకేతిక కళాశాలలో మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.సోమవారం నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోని విద్యార్థులకు ఆగస్టు 18న మరోమారు పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని, చిన్న వయసు నుంచే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని,ఆరోగ్యవంతమైన నడవడికతో మంచిగా చదువుకోవాలని తెలిపారు.నులిపురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అందరు సద్వినియోగం చేసుకోవాలని , తప్పనిసరిగా 19 సంవత్సరాలలోపు వయస్సు కల్గిన ప్రతి ఒక్కరు నివారణ మందులు వేసుకోవాలని అన్నారు.జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని,పెద్ద వాళ్ల కంటే పిల్లల ఆరోగ్యంపై నులి పురుగుల ప్రభావం ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు అందే పోషకాలను ఇవి తీసుకోవడం ద్వారా వారిలో ఎదుగుదల లోపం కనిపించడంతో పాటు ఇతర సమస్యలకు కారణమవుతాయని అన్నారు. పిల్లల్లో నులి పురుగులు ఉంటే ఆరోగ్య సమస్యలతో పాటు ఎదుగుదల లోపిస్తుందని,రక్తహీనత, పోషకాల లోపంతో చిన్నారులకు పౌష్టికాహారం అందించినా ఉపయోగం ఉండదని,1నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలకు ఒక మాత్ర చొప్పున వేసుకొని పూర్తిగా నమలమని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా.కళావతిబాయి, ఉపాధ్యాయులు,వైద్యాధికారులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ టౌన్ షిప్ వేలానికి ప్రభుత్వం నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వ ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహించేందుకు ప్రణాళికలు చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి లోని రాజీవ్ స్వగృహ భవన సముదాయాన్ని సోమవారం స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎస్ఇ భాస్కర్ రెడ్డి, ఇఇ నరేందర్ రెడ్డి, జిల్లా టిఎస్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, బిల్డర్స్ తో కలిసి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి నిర్మాణంలో ఉన్న ఎనిమిది బ్లాక్ లు తిరుగుతూ ఇళ్లను పరిశీలించారు.ఆనతరం కలెక్టర్ రాజీవ్ స్వగృహ టౌన్ షిఫ్ బహిరంగ వేలానికి సంబంధించి జిల్లా ప్రముఖ కంపెనీల ప్రతినిధులు, బిల్డర్స్ తో ఫ్రీబిడ్ ముందస్తు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీాప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మంలోని రాజీవ్ స్వగృహకల్ప అనేది సొంత ఇంటి కలను నెరవేర్చడానికి ఉద్దేశించి రూపొందించబడిన గృహనిర్మాణ సముదాయమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, మధ్యతరగతి ప్రజల సొంతింటి కల నెరవేర్చేందుకు రాజీవ్ స్వగృహ మంచి సదావకాశమన్నారు. పోలేపల్లి రెవెన్యూ పరిధిలోని మున్నేరు ఒడ్డున బహుళ అంతస్తుల భవనాలలో ఎనిమిది బ్లాకులు,తొమ్మిది ఫ్లోర్లు, ఒక్కో ఫ్లోర్ కు 8 ఫ్లాట్లు ఉన్నాయన్నారు. మొత్తం మీద 576 ఫ్లాట్లు ఉన్నట్లు తెలిపారు. నిర్మాణ పనులు దాదాపు పూర్తి అయ్యాయని, ఇంటీరియల్ డెకరేషన్ పనులు మిగిలి ఉన్నాయని తెలిపారు.అసంపూర్తిగా ఉన్న రాజీవ్ స్వగృహ ప్రాజెక్టును మొత్తంగా ప్రాజెక్టుగా అందుబాటులో ఉన్న బహిరంగ భూమిని మినహాయించి ఉన్న చోట ఉన్న విధంగానే ప్రాతిపదికన విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఇఎండీ చెల్లించడానికి సిద్ధంగా ఉన్న సంఘాలు, బిల్డర్లు, డెవలపర్లు సహా వ్యక్తులు ఎవరైన సెప్టెంబర్ 6వ తేదీ వరకు బహిరంగవేలంలో టెండర్ దాఖలు చేయవచ్చని అన్నారు.ఉద్యోగస్తులకి ఈగేటెడ్ కమ్యూనిటీని అందుబాటులోకి తీసుకురావడానికి ఉద్యోగ సంఘాలు చేస్తున్న కృషిని ప్రత్యేకంగా గుర్తుచేస్తూ కలెక్టర్ అభినందించారు. త్వరలో మున్నేరు రిటైనింగ్ వాల్ పూర్తి చేస్తామని, తద్వారా ఖమ్మం నగరానికి పడమర భాగంలో ఉన్న ఏదులాపురం మున్సిపాలిటి అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందని, హైవే రోడ్డు మార్గాలు వస్తున్నాయని ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఈ భవన సముదాయంనకు 60 ఫీట్ల రోడ్డు మంజూరు అయిందని పనులు వేగంగా పనులు జరుగుతాయని అన్నారు.సంఘం తరపున ఉద్యోగులు ఈ సముదాయాన్ని ఫ్లాట్లుగా కొనేందుకు సిద్ధపడ్డ ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గేటెడ్ కమ్యూనిటీ నమూనా రూపొందించిన బ్రోచర్ ని కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హౌసింగ్ శాఖ అధికారి భూక్యా శ్రీనివాస్,అధికారులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విద్యార్థులతో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



(మొదటి పేజీ తరువాయి...)

చదివే విద్యార్థులకు ఆమె పేరు మీదగా నోట్ బుక్స్, పెన్నులు,కంబాక్స్ లు పంపిణీ చేశారు.పట్టణ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రజాప్రతినిధులు అంగరంగ వైభవంగా కేకులు కట్ చేసి,మిఠాయిలు పంచుకొని జై మట్టా అంటూ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఉదయం నుండి ఆమె ఇంటికి అధికారులు ప్రజాప్రతినిధులు వచ్చి ఆమెకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆర్యవైశ్యుల మధ్య డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ చదువుకున్న ప్రభుత్వ పాఠశాలలో భారీ కేక్ కట్ చేసి,విద్యార్థులతో కలిసి తమ వేడుకలు జరిపినారు.ఐటిఐ,పాఠశాలలో చదివే విద్యార్థులు మొదట,రెండవ, తృతీయ స్థాయిలో ఉన్న విద్యార్థులకు ఆర్యవైశ్యులు నగదు ప్రోత్సాహక బహుమతిని అందజేశారు. అనంతరం పాఠశాలలో పిల్లలకు తయారుచేసిన భోజనాన్ని విద్యార్థులతో కలిసి ఆమె భోజనం చేశారు. జిల్లా పరిషత్తు మహిళల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దూరం నుండి పాఠశాలకు వస్తున్నారని గమనించి, మండలంలో 240 సైకిళ్లను ఆషా స్వచ్ఛంద సంస్థ తరఫున అందజేశారు. ఇంటర్,డిగ్రీ చదివే పిల్లలకు యూనిఫామ్,నోట్ బుక్స్, 7,8,9 చదివే విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణీ చేశారు. విద్యార్థులకు పంపిణీ చేసిన సైకిళ్లతో పట్టణంలో ర్యాలీ తీసి పట్టణ ప్రజలకు ఉత్సాహాన్నినింపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి చేసిన పనులను ఏ.వి రూపంలో ప్రజలకు చూపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు హంగు, ఆర్భాటాలు లేకుండా,మా కుటుంబమే సేవలు చేసే కుటుంబం కాబట్టి, సేవలతోనే నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని నిర్ణయించుకున్నానని అన్నారు. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదివి ఒక డాక్టర్,ఒక ఎమ్మెల్యేగా మీ ముందు ఉన్నానని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు విద్యార్థులకు అందిస్తున్నారని,వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరినారు. ప్రతి ఒక్కరూ ఆమె దగ్గరికి వెళ్లి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల మాట వినాలని, ఉపాధ్యాయులు కొట్టారని కంప్లైంట్ చేయవద్దు, ప్రతి ఉపాధ్యాయుడు ఒక విద్యార్థిని ఒక డాక్టర్ గానో ఒక ఇంజనీర్ గానో, చేయాలని చూస్తుంటారని,సిటీ విష సంస్కృతి ఏర్పడింది కాబట్టి, విద్యార్థులు టెక్నాలజీలో అప్డేట్ ఉన్నారు కాబట్టి, విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పరిశీలిస్తూ ఉండాలని, సమాజంలో మంచిని తెలుసుకొని చెడును వదిలివేయాలని, సేవా కార్యక్రమాలు చేసేందుకు దేవుడు మాకు ఆ అదృష్టాన్ని కల్పించాడని, అందుకే మహా యజ్ఞములా సాగిపోతున్నామని, విద్యార్థులందరికీ ఉచితంగా మా హాస్పిటల్ లో వైద్యం అందిస్తామని, పాఠశాలలకు ఉచితంగా కరెంటు ఇచ్చామని, స్లీపర్స్ ఏర్పాటు చేశామని, ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేశామని, పాఠశాల ప్రారంభం రోజే విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్ అందజేశామని, ప్రతి విద్యార్థి ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని, మాకు లాగా ఉన్నత స్థాయికి ఎదిగాలని, అనంతరం పాఠశాలలో వనమహోత్సవం మొక్కలు నాటి,మొక్కలపై అవగాహన కల్పించారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక బహుమానంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు లెటర్ ప్యాడ్ రాసి సంతకం చేసి పంపించారు.ఈ కార్యక్రమంలో అన్ని డిపార్ట్ మెంట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు వ్యవసాయ శాఖ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ మండల అధ్యక్షులు గాదె చెన్నారావు,శివవేణు, చల్లగుండ్ల నరసింహారావు, చలసాని సాంబశివరావు,కమల్ పాషా,గఫార్, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి,కాంగ్రెస్ నాయకులు,అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రాయల రాము ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాగమయి జన్మదిన వేడుకలు

- తలసేమియా వ్యాధి గ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు





**తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను సోమవారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తల్లాడ మండల నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాముతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొమ్మినేని వెంకటేశ్వర్లు కె.వి, తుమ్మలపల్లి రమేష్, వేమిరెడ్డి కృష్ణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యువకులు ఉత్సాహంగా రక్తాన్ని దానం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము మాట్లాడుతూ తలసేమియా బాధితులు రక్తం లేక అనేక అవస్థలు పడుతున్నారని, ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పా టు చేసినట్లు తెలిపారు. ఎమ్మె ల్యే మరె న్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉం డాలని, సత్తుపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అడపా అనిల్ చౌదరి, గణేశుల రవి, అయినాల నరసింహా రావు, పొట్రు శరత్ బాబు, మూకర ప్రసాద్, బండి బాల సౌరి, పస్తం మద్దిరామయ్య, గుజ్జర్లపూడి చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మట్టా రాగమయిని సన్మానించిన అడపా అనిల్ చౌదరి





**తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి సన్మానించారు. సోమవారం సత్తుపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జన్మదినం సందర్భంగా ఆమెకు అనిల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నూతనకల్లు గ్రామ నాయకులతో కలి సి ఆయన శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనిల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన ఆనతికాలమై న సత్తుపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని తెలిపారు. తొలుత తల్లాడలోని ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా తలసేమియా బాధితులకు ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమంలో అడపా అనిల్ రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు కళ్యాణపు వెంకటయ్య, వీరబాబు, వరికొల్లు వంశీ తదితరులు పాల్గొన్నారు .

## నులిపురుగుల నివారణతో విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం :ఎంపీడీఓ రమాదేవి



**బోనకల్,ఆగస్టు 11,(ప్రజా జ్యోతి):** జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా సోమవారం మండల అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,కళాశాలలు,అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ జరిగిందని ప్రభుత్వ వైద్యాధికారిణి వేముల స్రవంతి తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఎంపిడిఓ రురావత్ రమాదేవి,విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య పాల్గొని విద్యార్థులకు మాత్రలు వేశారు, మండల వ్యాప్తంగా 2 నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలకు నులిపురుగుల నివారణ నిమిత్తము ఒక ఆల్బెండజోల్ మాత్ర మధ్యాహ్నం భోజనం తర్వాత ఇచ్చినట్లు స్రవంతి తెలిపారు.6208 మంది పిల్లలకు సోమవారం 5866 మందికి ఈ మాత్రను వేయడం జరిగిందని మిగిలినవారికి 18వ తేదీన తిరిగి వేయటం జరుగుతుందని తెలిపారు, ఆల్బెండజోల్ వలన పిల్లలలో ఉన్న నులిపురుగులు నశించి పిల్లలకు రక్తహీనత రాకుండా కాపాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలో ఎఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, ఆయా స్కూలు ఉపాధ్యాయులు,అంగన్వాడీ కార్యకర్తల సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ ప్రిన్సిపల్ సక్కుబాయి, వైద్య ఆరోగ్య సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఊరు -వాడల్లో పండుగను తలపించిన ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

- కల్లూరు మండల వ్యాప్తంగా ఉప్పొంగిన కాంగ్రెస్ పార్టీ అభిమానుల ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**కల్లూరు ఆగస్టు 11 ప్రజా జ్యోతి:** ఊరు –వాడల్లో సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలను కల్లూరు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం కల్లూరు మండల వ్యాప్తంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా అన్ని మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో సైతం పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు, కల్లూరు వ్యవసాయం మార్కెట్ చైర్మన్ భాగం నీరజా దేవి కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల సమక్షంలో ఎమ్మెల్యే జన్మదిన పురస్కరించుకొని కేకులు కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు నోటు బుక్స్, వారి సంఖ్యలో ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు అందించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం గుర్తింపుగా అభివృద్ధిలో భాగంగా ఓ మహిళగా ఓ డాక్టర్ గా సత్తుపల్లి నియోజకవర్గ ప్రజల కలలను సాకారం చేస్తూ అభివృద్ధికి నిలియంగా మట్టా దంపతులు విస్తృతంగా సమస్యలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రుల దృష్టికి తీసుకొని వెళ్లి వెంటనే పరిష్కారం మార్గంగా నిధులను కేటాయించేలా అహర్నిశలు శ్రమిస్తూ సత్తుపల్లి నియోజకవర్గం వర్గాన్ని అనేక విధాలుగా అభివృద్ధి బాటలో ముందడుగు వేస్తున్నారని అన్నారు, అదేవిధంగా ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే చేస్తున్న కృషి మరువలేనిదని ఇద్దరు దంపతులు నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి చేస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల వ్యాప్తంగా జయకేతనం ఎగరవేయాలని అన్నారు మరియు కల్లూరు మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా అన్ని గ్రామాలలో పండుగను తలపించే విధంగా సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాల పిలుపుమేరకు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు తమ వంతుగా ఆయా గ్రామాలలో మధ్యాహ్న భోజన పథకంలో చక్కని ఆహార విందును అందించారు. కల్లూరు మున్సిపాలిటీ మెయిన్ రోడ్ లో ఎమ్మెల్యే జన్మదిన పరిష్కరించుకొని భారీగా టపాసులు కాల్చి తమ అభిమానాన్ని కాంగ్రెస్ పార్టీ యొక్క పూర్వ వైభోగాన్ని తమ అభిమాన రూపంలో చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి , శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగ, మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ,ఆలకుంట నరసింహారావు,దయాల కిషోర్ దత్, ఉస్మాన్, తురాబలి, పోట్రు అర్జున్ రావు, బత్తుల రాము,బైర్ల కాంతా రావు,సంఘం రామకృష్ణ,లింగ బోయిన పుల్లారావు,కళ్యాణపు వెంకటేశ్వరరావు, యర్కా రెడ్డి వెంకట్ రెడ్డి, జక్కుల కృష్ణయ్య, బిరవల్లి మాధవరావు, ఏనుగు సత్యంబాబు, తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్, పిచ్చిరెడ్డి, కల్లూరు మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా నోట్ బుక్స్ పెన్నులు పంపిణీ చేసిన నాగేశ్వరరావు



**తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలం వెంగన్నపేట గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో సత్తుపల్లి శాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ నాయుకులు ఎక్కిరాల నాగేశ్వరరావు విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ వెంగన్నపేట గ్రామంలో గల బాల్యం లో విద్యార్థులు మీరు అనుసరించే విధానాలు ఉన్నత విద్యలు చదువుకొవాటా నికి , ఉన్నతమైన ఉద్యోగం పొందాలి అంటే బాల్యంలో మీరు చదివే చదువు , క్రమశిక్షణ చాలా ముఖ్యం మీరు ఇప్పుడు చందుకున్న చదువు , మీరు నేర్చుకునే క్రమశిక్షణ మీ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని కోరారు.

## వెంకటనారాయణకి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

- పూలమాల వేసి నివాళులర్పించిన మండల అధ్యక్షులు గాలి దుర్గారావు



**బోనకల్,ఆగస్టు 11,( ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు సోదరులు పిల్లల మర్రి వెంకటనారాయణ సోమవారం మరణించడం జరిగింది, ఆయన మృతదేదేహానికి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. తర్వాత ఇటివలే చనిపోయిన బోళ్ల చిన్న లక్ష్మయ్య దశదినకర్మకు హాజరై నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు,సీనియర్ నాయకులు బంధం నాగేశ్వరరావు, నల్లమోతు సత్యనారాయణ,సాదం కొండల్ రావు,మర్సకట్ల సంజీవరావు,మరీదు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్ 65 కేసులు నమోదు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 65 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు.ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో శని,ఆదివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 16 కార్లు, 10 ఆటోలు, 39 ద్విచక్ర వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా గత వారం రోజుల్లో 32 సైలెన్సర్ మార్చిన బైక్స్ సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

## పిల్లల్లో రక్తహీనత నివారణకై ఆల్బెండొజోల్ టాబ్లెట్ పై అవగాహన

- డాక్టర్ నవ్య కాంత్



**కల్లూరు ఆగస్టు 11 ప్రజా జ్యోతి :**మనం తీసుకునే ఆహార పదార్థాలు మన శరీరానికి ఎంత మేలు చేస్తాయో ఆల్బెండజల్ టాబ్లెట్ వలన పిల్లల్లో మంచి ఆరోగ్యాన్ని అందిస్తుందని కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ నవ్య కాంత్ అన్నారు. సోమవారం కల్లూరు లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఈఓ నివేదిత అధ్యక్షతలో విద్యార్థిని విద్యార్థులకు ఆల్బెండజల్ టాబ్లెట్ లపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ దేవి మాట్లాడుతూ నులిపురుగుల నివారణతో పిల్లల్లో రక్తహీనత నివారణకై ఆల్బెండొజోల్ టాబ్లెట్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యక్రమాన్ని నిర్వహించటం ఎంతో అభినందనీయమని ఆల్బెండజల్ టాబ్లెట్ ద్వారా నులి పురుగులు నివారణ మరియు పిల్లల్లో ఎదుగుదల మంచి ఆహార అలవాట్లు తదితర వంటివి ఎంతో ఉపయోగంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చంద్రరావు, ఆలకుంట నరసింహారావు, భాగం ప్రభాకర్, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ ధారా రంగ, ఉస్మాన్, తురాబలి, దామల సురేష్, బైర్ల కాంతారావు, పెద్ద బోయిన నరసింహారావు, ఉబ్బన శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## గోపిశెట్టి వెంకటేశ్వర్లను పరామర్శించిన తుంబూరు దయాకర్ రెడ్డి



**తల్లాడ, ఆగస్టు 11 ( ప్రజా జ్యోతి ):** ఇటీవల గుండె బైపాస్ సర్జరీ చేయించుకున్నా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం పరామర్శించారు. ఆయన ఆరోగ్య యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యం గా ఉండాల ని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడుగులూరి లక్ష్మారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ ఈ సూబ్ , ముస్లిం మైనార్టీ సెల్ నాయకులు షేక్. యాకూబ్ పాషా ఉన్నారు.

## పిల్లలను రక్తహీనత నుండి కాపాడండి

- కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అజిత కుమారి

**పాలేరు ఆర్సీ ఆగస్టు 11 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం మండలంలోని ప్రభు త్వ, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీల్లో, పిల్లలకు ఆల్బెండేజర్ టాబ్లెట్లను కూసుమంచి మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ సిబ్బంది ఆధ్వర్యంలో 300 మంది పిల్లలకు పంపిణీ చేశారు . స్పెషల్ ఆఫీసర్ అజిత్ కుమా ర్ మాట్లాడుతూ కడుపులో నులిపురుగులు ఉండడం వల్ల బాల, బాలికల్లో పోషకాహార లోపం రక్తహీనత పెరుగుదల తగ్గుతుందని అందుకే ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండేజర్ టాబ్లెట్లు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఏఎన్ఎం సరిత, వైద్య సిబ్బంది ,ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



# మండల వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతం

- ఒకటి నుండి 19 సంవత్సరాల పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రను సేవించాలి
- మండల స్పెషల్ ఆఫీసర్ ధనసరి పుల్లయ్య, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 11, ప్రజాజ్యోతి :**

ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 10న, ఆగస్టు 11న దేశవ్యాప్తంగా నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ కార్యక్రమాన్ని 2015లో భారత ప్రభుత్వ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రారంభించింది. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాలు ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలలో, ఆరోగ్య కేంద్రాలలో మండల వ్యాప్తంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల ప్రత్యేక అధికారి దనసరి పుల్లయ్య, షేక్ సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం జరిగింది. పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నులిపురుగుల నిర్మూలన దిన ప్రాముఖ్యతను వివరించారు. పిల్లల్లో నులిపురుగుల సంక్రమణను తగ్గించడం కోసం ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను సేవించాలి, ఆరోగ్యకరమైన పోషకాహారాన్ని ప్రోత్సహించాలి, పిల్లల భవిష్యత్తును మెరుగుపరిచేలా వారి ఆరోగ్యాన్ని కాపాడటం నులిపురుగుల నిర్మూలన దిన ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. 1–19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పిల్లల పాఠశాలలకు వెళ్ళి విద్యార్థులకు అల్బెండాజోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తారు. నులి పురుగుల కారణంగా కలిగే సమస్యలు పోషకాహార లోపం, రక్తహీనత (అనీమియా), పిల్లల పెరుగుదల, బుద్ధి వికాసంలో అంతరాయం, కడుపు నొప్పి, అలసట ప్రధాన సమస్యలుగా ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తారు. కావున అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ధనసరి పుల్లయ్య, ఎంపీడీవో షేక్ షీలార్ సాహెబ్, డాక్టర్ అవినాష్, డాక్టర్ మహేందర్ రెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం విజయ కుమారి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నేరస్తుడికి జైలు శిక్ష

**కల్లూరు ఆగస్టు 11 ప్రజా జ్యోతి :**తేదీ 08. 06 2025న కల్లూరు మండలం చెన్నూరు గ్రామ శివారు పెట్రోల్ బంక్ వద్ద పార్కింగ్ చేసి ఉంచిన చెన్నూరు గ్రామస్తుడు చింతలపాటి సుబ్బారావుకు చెందిన ట్రాక్టర్ మరియు ట్రక్కు దొంగతనం జరగగా, సుబ్బారావు ఇచ్చిన మేరకు ఎస్ఐ హరిత కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి, నేరానికి పాల్పడిన కాకరకాయల నరేష్ తండ్రి శంకరయ్య నివాసం వందనం గ్రామం చింతకాని మండలం ను అరెస్టు చేసి, రిమాండ్ చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగ, విచారణ జరిపి ముద్దాయి పై నేరారోపణలు రుజువు కావడంతో అదనపు ప్రథమ శ్రేణి మేజిస్ట్రేట్ సత్తుపల్లి సదరు ముద్దాయి నరేష్‌కు ఆరు మాసాల కారాగార శిక్ష విధించినారు. ఇట్టి కేసులో శిక్ష పడడంలో కల్లూరు పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ మల్లికార్జున్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ J. ప్రదీప్ సహకరించినాడు.

## జీళ్ళచెరువులో వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**పాలేరు ఆర్సీ ఆగస్టు 11 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సోమవారం వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుదీఫ్ పర్యవేక్షణలో గోపాలరావుపేట నుంచి కూసుమంచి వరకు రహదారి పక్కనే 1000 మొక్కల నాటే కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు, పంచాయతీ కార్యదర్శి రాజేష్ ప్రారంభించారు. జీళ్ళచెరువులో సుమారు మూడు కిలోమీటర్ల పాటు మొక్కలను వేస్తున్నామన్నారు. రెండు రోజుల్లో మొక్కలు నాటడం పూర్తి చేస్తామని కార్యదర్శి రాజేష్ తెలిపారు. ప్రతి మొక్కకు ట్రీ గాడ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కొండా శ్రీనివాస్ రావు, అంబాల లింగయ్య, ముద్రబోయిన సత్యనారాయణ, తమ్మరబోయిన లక్ష్మయ్య , గోపి లక్ష్మయ్య, సిబ్బంది బాలబోయిన గోపి, వెంకన్న, నాగయ్య పాల్గొన్నారు.

## గంగుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య



**కల్లూరు ఆగస్టు 11 ప్రజా జ్యోతి:**ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో సోమలింగారెడ్డి బజారుకు చెందిన గంగుల మంగతాయారు చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య , కుటుంబ సభ్యులైన భర్త మురళి, కుమారులు వేణు, సాయి, మల్లిక్ యాదవ్ లను పరామర్శించి , ఏ విధంగా మరణించారు అని తెలుసుకొని వారిని ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## గ్రేస్ సంస్థ సేవలు అభినందనీయం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐదు వందల మందికి ఎదులపురం, పెద్దతండ , వరంగల్ క్రాస్ రోడ్, నాయుడుపేట, జలగంనగర్ మామిళ్ళగూడెం గ్రేస్ సర్వీసు సొసైటీ ద్వారా అందించిన పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు అందించారు. పలువురు ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ, సంస్థ చైర్మన్ జాకబ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు, సంస్థ సిబ్బంది జాన్, రెడ్డి, సతీష్‌లు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం ఎస్సీ కాలనీలో సమస్యలు పరిష్కరించండి

- కలెక్టర్ కు వినతి అందించిన ఆపతి రామారావు..





**తల్లాడ, ఆగస్టు 11 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారు గూడెం గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా ఉన్నటువంటి కాలనీలో వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని బిజెపి సీనియర్ నాయకులు ఆపతి రామారావు సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ వినతి పత్రం అందించారు. ఈ కాలనీవాసుల మధ్యలో ఎన్ఎస్పి సిరిపురం మేజర్ ప్రవహిస్తూ ఉన్నందున ఆ కాలువలో నీరు అంతా కూడా కాలనీవాసుల ఇండ్లలోకి చేరుతుంది. మురుగునీటి సౌకర్యం ఏమాత్రం కూడా లేదు ఏ చిన్న వర్షం కురిసిన కూడా కాలనీవాసుల ఇండ్లన్నీ జలమయం అవుతున్నాయి నీరు నిలువట వలన కాలనీవాసులు పలు రకాల రోగాలతో బాధపడుతూ ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామం మధ్యలో ప్రవహి స్తున్న ఎన్ఎస్పీ కాలువకు ఇరువైపులా సిమెంట్ లైనింగ్ చేసి నీటిని బయటకు రాకుండా చేసి ప్రమాదాలు జరగకుండా కాలువ కట్టకు ఇరువైపుల ఫెన్సింగ్ వేసి మరల ఎస్సీ కాలనీవాసులకు డ్రైనేజీ సౌకర్యము కల్పించి ఎస్సీ కాలనీలో ఆగుతున్న మురుగునీరుని ప్రత్యేక (డ్రాయిన్) మురికి కాలువలు వేసి ఎస్సీ కాలనీవాసులను ఆదుకోవాలని కలెక్టర్ కు విన్నవించారు. కార్యక్రమం లో కాలనీవాసులు కిసింది, ప్రసాదు, కృష్ణ, బాబు, వీరభద్రం, శ్రీను పాల్గొన్నారు.

## ఐదు కిలోమీటర్ల రెడ్ రన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు యూత్ ఫెస్ట్ 2025 లో భాగంగా సోమవారం ఉదయం 10గం.లకు సర్దార్ పటేల్ స్టేడియం నందు 5 కిలోమీటర్ల 'రెడ్ రన్' కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 5 కిలోమీటర్ల రెడ్ రన్ పరుగు పందెం పోటీలను బాలురు, బాలికలు విభాగంలో నిర్వహించగా గెలుపొందిన వారికి మొదటి బహుమతి వెయ్యి రూపాయలు, రెండో బహుమతి ఐదు వందలు ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లా యూత్ అఫైర్స్ డి.ఎస్.ఓ. వివిధ కళాశాలల ప్రోగ్రాం ఆఫీసర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సిబ్బంది డి.సత్యకుమార్, మహమూద్ అలీ,వీరయ్య, రామక్రిష్ణ, నెహ్రూ యువ కేంద్రం భాను ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు. బాలికల విభాగంలో కుమారి అఫ్రీన్, నాగజ్యోతి,బాలుర విభాగంలో అనిల్, గోపిలు విజేతలుగా నిలిచారు.

## పాలేరు ప్రజలకు వరంలా

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు

- మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా భాగంగా ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని 94మంది లబ్ధిదారులకు సుమారు రూ. 31 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి పథంలో వేగంగా దూసుకెళ్తోందని ఆయన అన్నారు.సీఎంఆర్ఎఫ్ సహాయం అందుకున్న లబ్ధిదారుల కళ్లల్లో ఆనందభాష్పాలు కమ్ముకున్నాయి.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు ప్రభుత్వం అండగా నిలిచిందని భావోద్వేగంతో తెలిపారు.

## ముదిగొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం





**ముదిగొండ ఆగస్టు11 (ప్రజా జ్యోతి ):** ముదిగొండ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ నిలిపురుగుల నివారణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎన్ సి డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామారావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి 1నుంచి19 ఏళ్ళ పిల్లలకు గవర్నమెంట్ ఉచితంగ ఆల్బెండజోల్ మాత్రలు అందజేశారు. ఇవి రక్తహీనత తగ్గించడంలో శారీరిక మానసిక ఎదుగుదల మెరుగుపరచడంలో సహాయ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి అంకం అరుణా దేవి మండల తహసిల్దార్ సునీత ఎలిజిబెత్ సూపర్వైజర్ లతా రాణి ఆర్బిఎస్కే అమూల్య చంద్ర ప్రకాష్ జెడ్ పి ఎస్ ఎస్ హెడ్ మాస్టర్ శాంతి , వసంత పాల్గొన్నారు

## సిపిఎం నాయకులు దొంగల కోటయ్య కుటుంబాన్నికి పరామర్శ

- ఎమ్మెల్సీ,ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఇటీవల అనారోగ్యంతో మరణించిన సీనియర్ సిపిఎం పార్టీ నాయకులు దొంగల కోటయ్య చిత్రపటానికి నివాళులర్పించి,కోటయ్య కుమారుడు దొంగల తిరుపతిరావుని,కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, నాయకులు ముత్యాల వెంకటప్పారావు,తిరుమలాయపాలెం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషబోయిన వీరన్న,మాజీ ఎంపీపీ తిరుపతిరావు, పైడిపల్లి సత్యనారాయణ, సిపిఎం పార్టీ నాయకులు విక్రం, నవీన్ రెడ్డి,కృష్ణయ్య, దొడ్డ కిషోర్,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్సై కూచిపూడి జగదీష్



**తిరుమలాయపాలెం, ఆగస్టు 11, ప్రజా జ్యోతి :** ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సోమవారం పాతర్లపాడు గ్రామంలో త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఎస్సై కూచిపూడి జగదీష్ అవగాహన సదస్సులో పాల్గొని అవగాహన కలిగించారు. వివరాల్లోకి వెళితే అమూల్యమైన ఓటును ఎలాంటి ప్రలోభాలకు లోనవ్వకుండా స్వేచ్ఛగా మీ మీ ప్రాంతాల అభివృద్ధి దృశ్య ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని. మీరు వేసే ప్రతి ఓటు భావి తరాలకు పునాదులుగా మారుతుందని, మీ ప్రాంత అభివృద్ధికి మీరు వేసే ఓటే కీలకమని పలు అంశాలు పేర్కొంటూ ప్రజలకు అవగాహన కల్పించారు.

# అయ్యప్ప స్వామి ఆలయానికి రూ.5లక్షలు విరాళం



**సత్తుపల్లి ఆగస్టు11(ప్రజా జ్యోతి):** పట్టణ శివారులో జె.వి.ఆర్ పార్కు ఎదురుగా గల శ్రీ హరిహరాత్మక అయ్యప్ప స్వామి దేవాలయానికి గర్భాలయ దాతగా బెంగళూరుకు చెందిన శ్రీ వాసవి కన్స్ట్రక్షన్ అధినేత గాదంశెట్టి నాగరాజు సోమవారం రూ..5 లక్షల రూపాయల చెక్కులు విరాళంగా అందజేశారు. ఉదయం గణపతి హోమం, అయ్యప్ప స్వామి అభిషేకం, అర్చన కార్యక్రమాలు ఆయన పాల్గొన్నారు. చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ దోసపాటి అమరలింగేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి బొంతు శ్రీనివాస్ రావు లకు అందజేశారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేష్, ఆచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.